# తీర్మానం

- ఏ విధమైన సంప్రదింపులు జరపకుండా, ప్రధానమైన స్టేక్ హోల్డర్స్‌ను పట్టించుకోకుండా, భవిష్యత్ దుష్ఫలితాలను ఏ మాత్రం పరిగణలోనికి తీసుకోకుండా, హేతుబద్ధత లేకుండా జరిగిన రాష్ట్ర విభజన ప్రక్రియ పట్ల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తన అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.
- ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలో సమతుల్య అభివృద్ధి లక్ష్య సాధన కోసం ఈ శాసనసభ కట్టుబడి ఉంది.
- భౌగోళికంగా రాష్ట్రానికి మధ్యలో ఉన్న విజయవాడ చుట్టుప్రక్కల రాజధాని వస్తే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి నిర్ణయించింది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ స్థాయి రాజధాని నగరం ఏర్పాటు కొరకు కావలసిన వనరులను అందించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ శాసనసభ అభ్యర్థిస్తోంది.
- రాష్ట్రం యొక్క పురోభివృద్ధి, ఆర్థిక ప్రగతికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం -2014లో పొందుపరిచిన అన్ని ప్రతిపాదనలు, పార్లమెంటులో అప్పటి ప్రధాని ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేసి కొత్త రాష్ట్ర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఈ శాసనసభ తీర్మానిస్తోంది.
- రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన వివక్షత పూరించడంలో భాగంగా లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఏర్పాటుకు కావాల్సిన అన్ని చర్యలను కేంద్ర ప్రభుత్వ తీసుకోవాలని ఈ శాసనసభ తీర్మానిస్తోంది.
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి కొరకు అవసరమైన ఆర్థిక మద్దతు, విధానపరమైన మద్దతును కేంద్ర ప్రభుత్వం అందించాలని ఈ శాసనసభ తీర్మానిస్తోంది.
- పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నాలుగేళ్ళలో పూర్తయ్యేలా అన్ని రకాల చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని ఈ శాసనసభ తీర్మానిస్తోంది.
- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సీట్ల కేటాయింపులో జరిగిన అన్యాయాన్ని సవరించడంలో భాగంగా రాజ్యాంగంలోని అధికరణలను దృష్టిలో పెట్టుకొని, ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సీట్ల సంఖ్యను 58కి పెంచాలని ఈ శాసనసభ తీర్మానిస్తోంది.

---